విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు
బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ
స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా
రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్


# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 20 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 2 గురువారం మే 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -20 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 2 THUSDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00


## ఎన్నికల నిర్వహణలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 01 : ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, నగదు, బహుమతుల పంపిణీని అధికారులు పూర్తిగా అరికట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు ఎంఎస్ నీనానిగం(విశ్రాంత ఐ.ఆర్.ఎస్ అధికారి) చెప్పారు. వ్యయ పర్యవేక్షణ కమిటీ, అనుబంధ విభాగాల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. అనంతరం మీడియా సెంటర్, వెబ్ క్యాస్టింగ్, సోషల్ మీడియా, వ్యయ కమిటీ, గ్రీవెన్స్ సెల్ విభాగాలను ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేలా అధికారులు పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు అన్నారు. ఎన్నికలు జరగనున్న ముందు 12 రోజులు కీలకంగా భావించాలన్నారు. నగదు చేతులు మారకుండా పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. అక్రమ రవాణా, తరలింపులను అరికట్టడానికి జిల్లా సరిహద్దులలో నియమించిన టీమ్ లు 24 గంటలపాటు పని చేయాలన్నారు. అధికారులంతా నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసినప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించవచ్చున్నారు. జిల్లా సరిహద్దులలో ప్రయాణించే వాహనాలన్నిటినీ నిశితంగా తనిఖీలు చేయాలన్నారు. ఒక వ్యక్తి నుంచి పదిమందికి యూపీఐ ద్వారా నగదు బదిలీ చేసినప్పటికీ బ్యాంక్ అధికారుల సహకారంతో విచారించాలన్నారు. హోటల్స్, బార్ లలో మద్యం విక్రయాలు అధికంగా నమోదైతే అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. విక్రయాలు, బిల్లులు, నిల్వలను పరిశీలించాలన్నారు. నగదు, మద్యం రవాణా ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్ట వద్దని, అక్రమ రవాణాపై గత అనుభవాలను వివరించారు. బాపట్ల జిల్లాలో ఏర్పాటుచేసిన వివిధ విభాగాల కంట్రోల్ రూమ్ ల పనితీరు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి టీమ్ ల పనితీరును పి పి టి ద్వారా కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో రూ.4.80కోట్ల విలువైన మద్యం, ఆభరణాలు, నగదు, బహుమతులు, ప్రచార సామాగ్రి, ఇతర వస్తువులను సీజ్ చేశామన్నారు. నోడల్ అధికారులు, ప్రత్యేక టీమ్ లు సమర్థంగా పనిచేస్తున్నాయని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఆ కేంద్రాలకు సూక్ష్మ పరిశీలకలను నియమించామన్నారు. ఎన్నికల నిర్వహణపై ముందస్తుగా తీసుకున్న చర్యలు, ఏర్పాట్లపై ఎన్నికల పరిశీలకులకు ఆయన నివేదిక అందించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై జిల్లాలోని పలు ప్రాంతాలలో కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా తరలిస్తున్న మద్యం, నగదు, మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టామని పి పి టి ద్వారా వివరించారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా పోలీస్ బలగాలను నియమించామన్నారు. పోలీసులను బృందాలుగా ఏర్పాటుచేసి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను ఎస్పీ ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో ఎన్నికల పార్లమెంట్ నియోజకవర్గం వ్యయపరిశీలకులు ఎస్.అరుణకుమార్, వ్యయపరిశీలకులు స్వప్నిల్ సాహెబ్ రావు, మరో పరిశీలకులు కనహయ్య పద్దార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వ్యయ పర్యవేక్షణ కమిటీ జిల్లా నోడల్ అధికారి హరికృష్ణ, పాల్గొన్నారు.

## రిజర్వేషన్లను రద్దు చేయం.. చేయనివ్వం: అమిత్ షా



చండీగఢ్: కేంద్రంలో మరోసారి భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపించడంపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు.తమ పార్టీకి రిజర్వేషన్లను రద్దు చేసే ఉద్దేశం లేదని స్పష్టంచేశారు. హస్తం పార్టీ పన్నుతున్న కుట్రలను ముందుకుసాగనివ్వమని దుయ్యబ ట్టారు. ఎన్నికల నేపథ్యంలో చండీగఢ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన ప్రచారంలో పాల్గొన్న అమిత్ షా కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు."అసత్యాన్ని బిగ్గరగా పునరావృతం చేస్తూ ప్రజలను నమ్మించడమే కాంగ్రెస్ ఫార్ములా. మరోసారి మోదీ గెలిస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని అబద్ధాలు చెబుతున్నారు. నా ఫేక్ వీడియోను సర్క్‌లేట్ చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీ సర్కార్ ఏనాడు రిజర్వేషన్ల తొలగింపు గురించి ప్రస్తావించలేదు. రిజర్వేషన్లను రద్దు చేయం.. చేయనివ్వం" అని అమిత్ షా పేర్కొన్నారు.

**తర్వాత ఆ నింద ఖర్గే పైనే..**

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి చవిచూస్తుందని.. ఆ తర్వాత ఆ నిందను పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై వేస్తుందని షా ఆరోపించారు. ఓడిపోయే కుటుంబం కోసం అసత్యాలను ప్రచారం చేయెుద్దం టూ ఆయనకు సూచించారు. "ప్ర ధాని మోదీ మెజారిటీని ఉపయో గించి ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు, బాల రాముడి మందిరం, సీఏఏ అమలుచేశారు. ఐదేళ్లలో ఝూర?ండ్, బిహార్, తెలంగాణ, ఏపీ, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో నక్సలిజాన్ని నిర్మూలించారు. మరోసారి మోదీ ప్రధాని అయితే.. రెండేళ్లలోనే చత్తీస్‌గఢ్‌లో నక్సలిజం నామరూపాలు లేకుండాపోతుంది. ఇది మోదీ గ్యారంటీ" అని వ్యాఖ్యానించారు.

## వారణాసిలో మే 13న మోదీ నామినేషన్..!



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి భాజపా తరఫున వరుసగా మూడోసారి పోటీ చేస్తున్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ .ఇందుకోసం ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. మే 13న ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించనున్నట్లు యూపీ భాజపా వర్గాలు వెల్లడించాయి. ర్యాలీకి ముందు ఆయన కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని దర్శించుకోనున్నట్లు సమాచారం. అనంతరం వారణాసిలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి.మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్ ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. వారణాసి నియోజకవర్గానికి చివరివిడతలో భాగంగా జూన్ 1న పోలింగ్ జరగనుంది. మే 7న నోటిఫికేషన్ వెలువడనుంది. ఈనెల 14వ తేదీ వరకు నామినేషన్లు సమర్పించేందుకు గడువు ఉంది. దీనికి ఒకరోజు ముందు మోదీ తన నామినేషన్ పత్రాలను సమర్పించనున్నట్లు భాజపా వర్గాలు తెలిపాయి.ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని మోదీ తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ 3.5 లక్షల ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి.

## మోడీ మనసు వైసీపీలో.. తనువు టీడీపీలో?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం ముంచుకొచ్చేస్తోంది. అదేరోజు లోక్ సభ ఎన్నికల పోలింగ్ కూడా జరగనుంది. అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని నిలవరించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం, జనసేన..భారతీయ జనతాపార్టీతో కలిసి కూటమిని ఏర్పాటు చేసి ఎన్నికల బరిలోకి దిగాయి. 2019 ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు బీజేపీకి వచ్చాయి. కనీసం ఒక్క శాతం ఓటుబ్యాంకు కూడా లేని బీజేపీకి ఆరు లోక్ సభ సీట్లు, 10 అసెంబ్లీ సీట్లు కేటాయించి పెద్ద సాహసమే చేస్తున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్న ఒప్పందంతోనే బీజేపీకి ఈ సీట్లు కేటాయించారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పార్టీల్లో పెరుగుతున్న అసహనం : రోజులు గడిచేకొద్దీ కూటమిలోని తెలుగుదేశం, జనసేన నేతల్లో అసహనం పెరిగిపోతోంది. బీజేపీకి సీట్ల త్యాగంద్వారా తాము కోరుకున్నది లభించడం లేదనే అసంతృప్తి రోజురోజుకు పెరిగిపోతోంది. ఒకరిద్దరు అధికారులను విధుల నుంచి తప్పించారుకానీ తాము కోరుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇన్ ఛార్జి డీజీపీ బదిలీ మాత్రం జరగ డంలేదనే అసహ నంతో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. పుంగనూ రులో దాడులు, పల్నాడులో ఉద్రి క్తతలు, రాష్ట్రవ్యాప్తంగా మద్యం డంప్ అవుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని, పింఛన్ల విషయమై సీఎస్ కుఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా స్పందిం చడంలేదని ఇరు పార్టీల నేతలు మండిపడుతున్నారు.

మౌనమే సమాధానం : డీజీపీ శాంతిభద్రతలను కాపాడలేకపోతున్నారని, ఆయన్ని మార్చాలని కోరుతున్నప్పటికీ కేంద్రం నుంచి సమాధానం రావడంలేదు. మరోవైపు గాజుగ్లాసు గుర్తు స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే విషయంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ బీజేపీ నుంచి మౌనమే సమాధానంగా వస్తోంది. గాజుగ్లాసును జనసేనకు రిజర్వు చేసిన తర్వాత స్వతంత్రులకు కేటాయించకూడదు. కానీ కేటాయించారు. దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈసీ ఆదేశాలివ్వడంలేదన అసంతృప్తి నేతల్లో కనపడుతోంది. బీజేపీ నుంచి వీరు కోరుకున్న సహకారం మాత్రం లభించడంలేదు.



నరేంద్రమోడీ, అమిత్ షా మనసు వైసీపీవైపు ఉన్నట్లుందని, తనువు మాత్రం టీడీపీ, జనసేనవైపు మరోచోట ఉందనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వెళుతున్నప్పటికీ మిత్రపక్షంగా అందించాల్సిన సహకారం మాత్రం బీజేపీ నుంచి కొరవడుతోందని తెలుగుదేశం, జనసేన నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## యువత మేలు కోవాలి: పవన్ కళ్యాణ్ పిలుపు

మండపేట: జగన్ రెడ్డి రాజకీయ జీవితానికి ప్రజలు హాలిడే ప్రకటించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కోనసీమ రైతాంగం గిట్టుబాటు ధర రాక కన్నీరు మున్నిరై పంట విరామం ప్రకటించారని అవేదన వ్యక్తం చేశారు.కనీసం ఈ ప్రభుత్వం రైతులను ఆదుకున్న పాపానికి పోలేదని దుయ్యబట్టారు. ఇందుకు ప్రతిగా రైతాంగం, ప్రజలు, కార్మిక కర్షక వర్గాలు ఏకమై జగన్ కు పొలిటికల్ హాలిడే(రాజకియ విరామం) ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భారీ ఓటమిని జగన్ చవిచూసేలా ప్రజలు వజ్రాయుధంగా మారాలని పేర్కొన్నారు.ఉభయ గోదావరి జిల్లాలోని అన్ని స్థానాల్లో కూటమి హవా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మే డే సందర్భంగా కార్మిక కర్షక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ రాష్ట్రం లోరైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరోపించారు. మండపేట కల్వపువ్వు సెంటర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగిన విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సభలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ, కూటమి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, కొత్తపేట రామచంద్రపురం టిడిపి అభ్యర్థులు బండారు సత్యానందరావు ,వాసంశెట్టి సుభాష్, అనపర్తి బిజెపి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గంజాయి కి గిట్టుబాటు ధర వుందని ధాన్యం కు లేదని ప్రభుత్వ తీరును ఎండగట్టారు.గడిచిన ఐదేళ్ళ లో ఒక్కసారి కూడా జగన్ గిట్టుబాటు ధర కల్పించలేకపోయాడని విమర్శించారు.వ్యవసాయానికి అవసరమైన పనిముట్లను ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు.తానేమీ సరదాకి టీడీపీ తో జత కట్టలేదన్నారు.



రాష్ట్ర భవిష్యత్ కోసమే జతకట్టానని పేర్కొన్నారు.వైఎస్ జగన్ కి పొలిటికల్ హాలిడే ప్రకటించాలని కోరారు.ప్రతిపక్ష హోదా కూడా రానంతగా జగన్ కు భారీ ఓటమి రుచి చూపించాలని విజ్ఞప్తి చేశారు. తోట త్రిమూర్తులు కపిలేశ్వపురం మండలం లో నాలుగు రీచ్ లు నుండి కోట్లు దండుకున్నారని విమర్శించారు.ఒకప్పుడు పడవలపై ఇసుక తెచ్చి అమ్మకాలు సాగించి కొన్ని కుటుంబాలు జీవనోపాధి పొందేవన్నారు.ఈ పరిస్థితి తిరిగి రావాలన్నారు.ప్రకృతి వనరులను దోచేయాలని చూస్తే వారిని అంద పాతాళానికి తొక్కేస్తానని హెచ్చరించారు. ఈ ఆస్తి ప్రజలందరిదని పేర్కొన్నారు.సహజవనరుల ద్వారా రాష్ట్రం బాగుపడాలని పేర్కొన్నారు. జగన్ రాజ్యంఇసుక దోపిడీ కి అన్ని శాఖలు సహకరిస్తున్నాయని ఆరోపించారు.దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరి చేస్తే అది తనకు కూడా జరిగినట్టే అని పేర్కొన్నారు. బీసీ లపై కేసులు పెడితే అది పవన్ కళ్యాణ్ పై చేసినట్టే అని పేర్కొన్నారు.రాష్ట్రం లో లా అండ్ ఆర్డర్ బాగుండాలని పేర్కొన్నారు.అది కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం మనీ పేర్కొన్నారు. యువత భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వాన్ని ఆదరించ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మండపేట జనసేన దేనని చెప్పడానికే తాను మండపేట వచ్చానని పేర్కొన్నారు.జోగేశ్వరరావు ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తాతలు సంపాదించి ఇచ్చిన ఆస్తి పేపర్ లపై జగన్ బొమ్మ ఎందుకని ప్రశ్నించారు.తన ఆస్తి పేపర్ల పై జగన్ ముఖం తాను ఎందుకు చూడాలని నిలదీశారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, లాండ్ గ్రాబింగ్ యాక్ట్ ద్వారా జగన్ ప్రజల ఆస్తులు దోచేయాలనీ చూస్తున్నాడని మండిపడ్డారు.ఎన్నోసార్లు తన ఇంటినీ తాకట్టు పెడుతూనే వున్నానని వివరించారు.రేపు తాకట్టు పెట్టాలంటే తన దగ్గర పేపర్ లు ఎక్కడివీ అని ప్రశ్నించారు. ఒకడి మోచేతికింద అంబలి తాగే బ్రతుకులు మనవి కావన్నారు.అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే గంజాయి పండించే ఉన్మాదులను ఉక్కు పాదంతో అణచివేస్తానని హెచ్చరించారు.తాను ఒకసామాజిక వర్గం కోసం ఆలోచించే వ్యక్తిని కాదన్నారు. తనకు అన్ని వర్గాలు కావాలని చెప్పారుజోగేశ్వరరావు ను జన సేన పార్టీ అభ్యర్థిగా చూడండని పేర్కొన్నారు.ఆయన పని చేయకపోతే తన చొక్కా పట్టుకుని నిలదీయండని తాను సమాధానం చెబుతనని పేర్కొన్నారు.ఇంతమంది యువత వుండి ఒక్కడికి భయపడుతున్నారా అంటూ ప్రశ్నించారు.ఒక రాజకీయ నాయకుడికి భయపడుతున్నారని పేర్కొన్నారు.యువత దగ్గర దమ్ములేకపోతే ఎలా ధైర్యం లేని సమాజం చచ్చిపోవడం బెటర్ అని వ్యాఖ్యానించారు.తాను గుండెల్లో ధైర్యం నింపడానికి వచ్చానని పేర్కొన్నారు.ప్రజల ప్రాణానికి తన ప్రాణం అడ్డని పేర్కొన్నారు.దశాబ్దకాలం గా తన లక్ష్యం ప్రజల కష్టాలకు భుజం కాయడమేనని పేర్కొన్నారు.తనకు డబ్బు అవసరం లేదన్నారు. యువత భవిష్యత్ ముఖ్యమన్నారు.తోట జనసేన లోకి రాడని ప్రకటించారు. మండపేట పబ్లిక్ స్కూల్ లో ఇద్దరు భాగస్వామ్యులు మధ్య గొడవ వస్తే 100 మంది రౌడీ లు వచ్చి స్కూల్ ను మూయించివేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి వుంటే ఇలా జరిగేదా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ అసెంబ్లీ లో వుంటే ఇది జరగనిచ్చే వాడినా ఒకసారి ఆలోచించాలని పేర్కొన్నారు. తొక్కి నార తీసేసే వాడిని ఒక్కొక్కడికి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ద్రాక్షారామ దేవస్థానం నుండి భూములు పొంది కాపులకు కళ్యాణ మండపం కడతానని రెండు దశాబ్దాలైనా కట్టకుండా ఎందుకు అన్యాయం చేశారో తోట ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాపు కులం పేరు చెప్పుకొని తోట త్రిమూర్తులు తన ఆస్తులు పెంచుకున్నారే తప్ప ఆ సామాజిక వర్గం కు చేసింది శూన్యమని విమర్శించారు. పిల్లి సుభాష్ చంద్రబోస్, తోట త్రిమూర్తులు ఇద్దరు బద్ద శత్రువులని ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం జత కట్టారని విమర్శించారు. ఇద్దరు కలిసి ఉంటే జొన్నాడ యానం ఏటి గట్టు రోడ్ అభివృద్ధి అయ్యి ఉండేదన్నారు. అప్పుడేమో శత్రుత్వం ఇప్పుడేమో మిత్రుత్వం ఏమిటని ప్రశ్నించారు.ఇవన్నీ ప్రజలు ఓ కంట కనిపెడుతూనే వున్నారని పేర్కొన్నారు. దళితులు శిరోముండనం కేసులో శిక్ష పడ్డ తోట త్రిమూర్తులు దళితులకు ఎం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రజలు భవిషత్ కోసంవెన్నెముక విరగొట్టుకుని ప్ర ప్రజల కోసంపనిచేస్తున్నానని పేర్కొన్నారు. వేగుళ్ళ లీల కృష్ణ మాట్లాడుతూ తమ కోరిక ప్రకారం గతంలో రైతు సమస్యలపై మండపేట నియోజవర్గానికి పవన్ కళ్యాణ్ రెండుసార్లు విచ్చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు అడిగిన వెంటనే మండపేట విజయభేరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వేగుళ్ళ అజయ్ బాబు పవన్ ను సత్కరించారు. వేదిక పై మండపేట మున్సిపల్ మాజీ చైర్పర్సన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వి సాయికుమార్ బాబు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు సత్యానందరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మానవతకు 200 రోజుల మచ్చ

ఒకటీ, రెండూ కాదు... ఆరు నెలలు దాటింది. మంగళవారంతో ఏకంగా రెండు వందల రోజులు గడిచిపోయాయి. అయినా, పాలెస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆగడం లేదు. సంక్షోభానికి పరిష్కారమూ కనిపించడం లేదు.సామూహిక సమాధులు, కూలిన ఆస్పత్రులు, శిథిలాల కుప్పగా మారిన భవనాలు, ప్రాణాలు పోయిన వేలాది జనం, ప్రాథమిక వసతులు పూర్తి విధ్వంసంతో పాలెస్తీనా బావురుమంటోంది.తీవ్రవాద హమాస్ బృందం తమపై ఆకస్మికంగా దాడి చేసి, 250 మందిని బందీలుగా చేసుకొని, 1200 మంది ప్రాణాలు తీసినందుకు బదులుగా గత అక్టోబర్ 7న సైనిక చర్యకు దిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగిస్తూనే ఉంది. గాజాలోని 23 లక్షల జనాభాలో దాదాపు 85 శాతం మంది ఇళ్ళు వదిలి పారిపోయారు. హమాస్ ఏరివేతకని చెబుతూ మొదలుపెట్టిన ఈ పాశవిక, ప్రతీకార దాడిలో ఇప్పటికి 14 వేల పైచిలుకు పసిపిల్లలతో సహా 34 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని లెక్క. నిజానికి, ఆ సంఖ్య ఇంకా ఎక్కువేనని సహాయక సంస్థల అంచనా.గాజా భూఖండపు ఉత్తర ప్రాంతంపై ఇటీవల ఎన్నడూ లేనంతగా శతఘ్నుల వర్షం కురిపిస్తూ, అక్కడ నుంచి జనాల్ని ఖాళీ చేయమంటున్న ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంత ప్రధాన నగరమైన రాఫాపై దాడికి సర్వసన్నద్ధమవుతుండడం తాజా విషాద పరిణామం. పశ్చిమాసియాలోని ఈ సంక్షోభం అంతకంతకూ పెద్దదవుతూ వచ్చింది. ఇరాన్ సైతం ఇటీవల ఇజ్రాయెల్‌తో ఢీ అనడం పర్యవసానాలపై ప్రపంచం భయపడాల్సిన పరిస్థితి తెచ్చింది. పాలెస్తీనా శరణార్థులకు ఉద్దేశించిన ఐరాస సహాయ సంస్థ (యూఎన్ఆర్‌డబ్ల్యూఏ) ఉన్నా దానికిప్పుడు నిధులు లేని దుఃస్థితి.ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడికి ఆ సంస్థ సిబ్బంది కొందరు సహకరించారని ఇజ్రాయెల్ ఆరోపించింది. దాంతో ఆ సంస్థకు సహాయం అందిస్తున్న 16 దాతృత్వ దేశాలు నిధులు నిలిపివేశాయి. పర్యవసానంగా 45 కోట్ల డాలర్ల మేర నిధుల లోటు ఏర్పడి, వేలాది పాలెస్తీనియన్లు ఈ యుద్ధకాలంలో ఆకలిదప్పులతో అలమటిస్తున్నారు. అయితే ఇజ్రాయెల్‌వి నిరాధార ఆరోపణలని స్వతంత్ర పరిశీలనలో ఈ వారమే తేలింది. అమెరికా సహా ఇతర దేశాలు మానవతా అవసరంగా గుర్తించి, నైతిక బాధ్యతతో యూఎన్ఆర్‌డబ్ల్యూఏకు ఆర్థిక సాయం పునరుద్ధరించాలని అరబ్ లీగ్ తాజాగా డిమాండ్ చేస్తున్నది అందుకే.ఇజ్రాయెల్ భీకర దాడుల అనంతరం గాజాలోని ప్రధాన ఆస్పత్రుల వద్ద 300కు పైగా మృతదేహాలతో బయటపడ్డ సామూహిక భారీ సమాధుల దృశ్యాలు సహజంగానే అంతర్జాతీయ ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఇజ్రాయెలీ సైనికుల దాడుల్లో అంతర్జాతీయ మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా సాగిందనడానికి సమాధుల్లో కట్టేసిన చేతులతో, వివస్త్రంగా కనిపిస్తున్న శవాలే ప్రత్యక్ష సాక్ష్యం. అనుమానాలకు తావిస్తున్న ఈ సమాధులపై పారదర్శకంగా, స్వతంత్ర దర్యాప్తు జరపాలని ఐరాస ఇప్పటికే డిమాండ్ చేసింది.యూరోపియన్ యూనియన్ సైతం బుధవారం అదే అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. ఆగని ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో బాధిత పక్షం వైపు అంతర్జాతీయంగానూ క్రమంగా మొగ్గ కనబడుతోంది. పాలెస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడమే ప్రస్తుత సమస్యకు సత్వర పరిష్కారమని భావిస్తున్నవారి సంఖ్యా పెరుగుతోంది. గాజా సమస్య అంతకంతకూ మానవతా సంక్షోభంగా పరిణమిస్తుండడంతో తాజాగా జమైకా ప్రభుత్వం పాలెస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్టు ప్రకటించడం విశేషం. పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనమనే ఐరాస నియమావళి పట్ల నిబద్ధతే ఈ నిర్ణయానికి ప్రేరణ అని జమైకా పేర్కొంది.ప్రతి 10 నిమిషాలకూ ఓ పసివాడు చనిపోవడమో, గాయపడడమో జరుగుతున్న పాలెస్తీనాలో, ఇప్పటికి కనీసం 75 వేల టన్నుల పేలుడు పదార్థాల తాకిడికి గురై 62 శాతం ఇళ్ళు ధ్వంసమైన భూభాగంలో, ఆహార కరవుతో 11 లక్షల మంది అన్నమో రామచంద్రా అని అలమటిస్తూ రోజూ పదుల సంఖ్యలో ప్రాణాలు విడుస్తున్న ప్రాంతంలో... సత్వరమే సంక్షోభాన్ని పరిష్కరించి, శాంతి స్థాపన జరపకపోతే చరిత్ర మనల్ని క్షమించదు. ఒకప్పటి కీలకపాత్రధారి ఐరాస ప్రస్తుతం మాటలే తప్ప చేతలు లేక చేష్టలుడిగి చూస్తోంది.కాల్పుల విరమణకై ఈ ఆరునెలల్లో ఐరాస 4సార్లు తీర్మా నాలు చేసినా, అవన్నీ అగ్రరాజ్యాలు మోకాలడ్డడంతో వీగిపోవడం దురదృష్టం. ఐరాసలో అండగా నిలవడమే కాక, ఇజ్రాయెల్‌కు ఆయుధాలిస్తున్న అమెరికా ఆ దేశానికి ఇటీవలే 2600 కోట్ల డాలర్ల సాయం మంజూరు చేసి, శరణార్థులకేమో మొండిచేయి చూపడం పెద్దన్న ద్వంద్వనీతికి దర్పణం. గాజా పోరులో అమెరికా అధ్యక్షుడి విధానాలపై స్వదేశంలోనే నిరసనలు పెరిగాయి. పాలెస్తీనాకు అనుకూలంగా అమెరికాలోని అనేక విశ్వవిద్యాలయాల్లో వేలాది విద్యార్థులు వీధికెక్కడం విశేషం.పశ్చిమాసియాలో సమస్య పరిష్కారానికి అమెరికా, దాని భాగస్వాములు పాత కథ వదిలి, మళ్ళీ మథనం చేయాలి. భద్రత పరంగా ఇజ్రాయెల్‌కు ఉన్న ఆందోళనల్ని పోగొడుతూనే, పాలెస్తీనా ప్రజల ప్రత్యేక రాజ్య ఆకాంక్షను నెరవేర్చాల్సిన అవసరం ఉంది. ఈ ప్రయత్నాలు సఫలమయ్యేలా అటు ఇరాన్‌నూ భాగస్వామిని చేసి, శాశ్వత పరిష్కారానికై పాశ్చాత్య ప్రపంచం కృషి చేయాలి.ఇరాన్ సైతం పశ్చిమాసియాలో తన ప్రభావాన్ని విస్తరించుకోవడం కోసం లెబనాన్, గాజా, సిరియా, యెమన్‌లలో పరోక్ష శక్తులకు ఆయుధాలు సమకూర్చి, అండగా నిలిచే పని మానుకోవాలి. ఇలా పాముల్ని పాలుపోసి పెంచడం ఉగ్రిక్తతల్ని పెంచే పాపమని గుర్తించాలి. ఈ ప్రాంతంలో 90 లక్షల మంది మన ప్రవాసులున్నందు భారత్ సైతం ఇజ్రాయెల్, అరబ్ దేశాలతో సత్సంబంధాల రీత్యా కీలక భాగస్వాముల్ని ఒక దగ్గరకు చేర్చి, పరిష్కారానికి యత్నించాలి. వాణిజ్యంలో, ఇంధన సరఫరాలో కీలకమైన పశ్చిమాసియాలో శాంతి నెలకొంటేనే... ప్రపంచం సుభిక్షంగా ఉంటుంది.

# మైక్రో అబ్జర్వర్ల నిశిత పరిశీలన ఎన్నికల నిర్వహణలో ఎంతో కీలకం



భీమవరం.,మే 1 (రాయల్ జర్నలిజం): మైక్రో అబ్జర్వర్ల నిశిత పరిశీలన ఎన్నికల నిర్వహణలో ఎంతో కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక విష్ణు కాలేజీ ఆడిటోరియం నందు సార్వత్రిక ఎన్నికల నిర్వహణ విధుల్లో పాల్గొనే మైక్రో అబ్సర్వర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం. దీప, ఎల్.నిర్మల్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ శిక్షణా కార్యక్రమానికి హాజరైన సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల)కు ఎన్నికల నిర్వహణలో వారు నిర్వర్తించాల్సిన విధులను తెలియజేసి, పలు సూచనలు అందించారు. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా సూక్ష్మ దృష్టితో నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ఎం.దీప, ఐఏఎస్, ఎల్.నిర్మల్ రాజ్, ఐఏఎస్ లను నియమించిందన్నారు. అలాగే సూక్ష్మ పరిశీలకులు కేంద్ర ఎన్నికల మార్గదర్శకాలను అనుసరించి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బ్యాంకింగ్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే సూక్ష్మ పరిశీలకులుగా నియమించడం జరిగిందన్నారు. స్థానిక ప్రజలు, రాజకీయ నేతల పరిచయాలు, సంబంధాలు, ప్రమేయం లేకుండా పోలింగ్ నిర్వహణను సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సి వుంటుందన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి మైక్రో అబ్జర్వర్లకు డ్యూటీల కేటాయింపు, ఏ పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించాలి అనే వివరాలను పోలింగ్ తేదీకి ముందుగా తెలియజేయడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను పాటిస్తూ ఎన్నికల విధి నిర్వహణలో ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్.నిర్మల్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ రోజున విధులకు హాజరయ్యే మైక్రో అబ్జర్వర్లు నిర్భయంగా ఎలాంటి ఒత్తిడులకి లోను కాకుండా సమర్థవంతంగా విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధులకు హాజరమయ్యే లోపు పోలింగ్ స్టేషన్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సంబందించిన అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికలను నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనేదే ధ్యేయం అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్స్ విభాగం నోడల్ అధికారి కె.సి.హెచ్ అప్పారావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, మైక్రో అబ్జర్వర్లుగా ఎన్నికల విధులకు హాజరయ్యే పోలింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ప్రభుత్వ విధాలపై పోరాడాలి




భీమవరం.,మే 1 (రాయల్ జర్నలిజం): మేడే స్ఫూర్తితో ప్రభుత్వ విధాలపై పోరాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజా రామ్మోహన్ రాయ్ పిలుపునిచ్చారు బుధవారం నాడు స్థానిక సిఐటియూ ఆఫీస్ వద్ద సిఐటియు భీమవరం పట్టణ కార్యదర్శి బి వాసుదేవరావు అధ్యక్షతన మే డే సభ జరిగింది సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడారు పదేళ్ల మోడీ ప్రభుత్వం పాలనలో ఒక్క పరిశ్రమ స్థాపించలేదని ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు మూసి వేస్తున్నారని విమర్శించారు ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు చెప్పిన మోడీ ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో అత్యంత తక్కువ వేతనాలతో కార్మికులుజీవిస్తున్నారని తెలిపారు 48 కార్మిక చట్టాలు రద్దుచేసి యాజమాన్యాలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు రద్దు చేసిన చట్టాలను పోరాడి సాధించుకోవాలన్నారు మత విశ్వాసాలతో కార్మికుల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతీస్తున్నారని కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు 1890లో సాధించుకున్న ఎనిమిది గంటల పని మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు రానున్న కాలంలో ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకుంటున్న మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని కోరారు రాష్ట్రంలో కార్మికులు కనీస వేతనం అమలు చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమయిందని ఇంతవరకు కనీస వేతనాలు సవరించి బోర్డు ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు రాను ఎన్నికల్లో ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు వస్తున్న వారిని గెలిపించాలని కోరారు వివిధ యూనియన్ల నాయకులు బి గోపి మూర్తి పట్టాభి రామయ్య కే సత్యనారాయణ ఎస్ శిరీష సిహెచ్ వెంకటేశ్వరరావు నీలోపు రాజు బంగారు వరలక్ష్మి ఎస్ సత్యనారాయణ డి నాగేశ్వరరావు బంగారు గణేష్ తదితరులు పాల్గొన్నారు బి చైతన్య ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండల కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు బి వాసుదేవరావు సిఐటియు భీమవరం పట్టణ కార్యదర్శి

# అభ్యర్థుల సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



భీమవరం,మే 1 (రాయల్ జర్నలిజం):బుధవారం స్టానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగు కళాశాలలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉండి అసెంబ్లీ నియోజకవర్గనికి సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ (ఇవియం)ల వినియోగానికి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పోటీచేసే అభ్యర్థులు,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం నియోజక వర్గాలు ఎన్నికల సాధారణ పరిశీలకుల ఎల్ నిర్మల్ రాజ్ సమక్షంలో ఉండి అసెంబ్లీ రిటర్నింగు అధికారి, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ర్యాండమైజేషన్ ద్వారా ఏయే ఇవియంలు ఏయే పోలింగు కేంద్రానికి వినియోగించనున్నారో వివరించారు. ఈవిఎమ్ లు కేటాయించిన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గం లో 239 పోలింగు కేంద్రాలకు సంబంధించి ఈవియంలను రెండవ విడతగా కంప్యూటరు ద్వారా ర్యాండమైజేషన్, బ్యాలెట్ యూనిట్ (బి యు -239 ), కంట్రోల్ యూనిట్ (సి యు - 239), 239-వివి ప్యాట్ల అభ్యర్థులు మరియు ఏజెంట్లు సంక్షమలో ఆరు రౌండ్లు కంప్యూటరు ద్వారా ర్యాండమైజేషన్ చేయడం జరిగిందన్నారు. పోలింగు కేంద్రాలకు కేటాయించడం, బియు లు, సియులు వివి ఫ్యాట్ 30 శాతం రిజర్వులో ఉంచడం జరుగుతుందని తెలిపారు, అనంతరం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాల నందు స్ట్రాంగు రూమ్లో భద్రపరిచిన బియులు, సి యు లు, మరియు వివి ప్యాట్ల ను పోలింగు కేంద్రాల నెంబర్లు వారిగా స్ట్రాంగు రూమ్స్ లో అభ్యర్థులు సమక్షంలో పెట్టడంతో అభ్యర్థులు, ఏజెంట్లు సంతృప్తి వ్యక్తపరిచారాని ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగు అధికారి, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ఉప తహసీల్దార్లు,ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి చేసాం కాబట్టే ఓటు అడుగుతున్నాం...



భీమవరం,మే 1 (రాయల్ జర్నలిజం): సంక్షేమం, అభివృద్ధి చేసాం కాబట్టే ప్రజల్లోకి వెళ్లి ఓటు అడుగుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అయితే ప్రజలను మోసం చేసిన చంద్రబాబు, కూటమికి ఓటు అడిగే హక్కు ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బుధవారం సాయంత్రం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలతో కలిసి భీమవరం మండలంలోని కొమరాడ, అనాకోడేరు, ఎల్విఎన్ పురం, గొల్లవానితిప్ప గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలలో 650 కి పైగానే హామీలను ఇచ్చి ఇదే కూటమి పేరుతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, అయితే ఒక్క హామీని కూడా ఆయన అమలు చేయలేదని గుర్తు చేశారు. దీని ఫలితంగా 2019లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు 23 సీట్లు ఇచ్చి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అయితే మళ్లీ మరోసారి అధికారంలోకి వచ్చి దాచుకోవడానికి, దోచుకోవడానికి సిద్ధపడుతున్న చంద్రబాబు కూటమి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో పేరుతో ప్రజలను వంచించి తద్వారా ముఖ్యమంత్రి సీటు ఎక్కడానికి చంద్రబాబు తహతహలాడుతున్నారని, కాని ఆయన అనుకున్నట్లుగా ప్రతిపక్షంగా కూడా డిపాజిట్లు దక్కవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ఎన్ని హామీలను ఇచ్చినా ప్రజలు మాత్రం వాటిని నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. భీమవరం నియోజకవర్గంలో తాను చేసినన్నీ అభివృద్ధి పనులు ఉమ్మడి కూటమి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు ఎప్పుడైనా చేశారా అని ఆయన ప్రశ్నించారు. పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన రామాంజనేయులు భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటి పడేలా చేశారని పేర్కొన్నారు. అభివృద్ధికి చిరునామాగా భీమవరం నియోజకవర్గాన్ని తాను తీర్చిదిద్దానని, మంత్రి పదవిని సైతం త్యాగం చేసి జిల్లా కేంద్రాన్ని భీమవరం కు తీసుకురావడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా భీమవరం మండలంలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలను ఇచ్చి, వారికి రిజిస్ట్రేషన్ కలిగిన పట్టాలను కూడా ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా ఒక్కో గృహ నిర్మాణానికి 1 లక్షా 80 వేల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటుగా, లబ్ధిదారుల కోరిక మేరకు బ్యాంకుల ద్వారా 35 వేల రూపాయల వరకు రుణాలు ఇప్పించడం కూడా జరిగిందన్నారు. మరో ప్రక్క ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు జలజీవన్ మిషన్ పథకంలో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. పనులు కూడా చాలా గ్రామాలలో జరిగాయని అన్నారు.

**పదేళ్ల కాలంలో అంజిబాబు ఏం అభివృద్ధి సాధించారు...**

పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన అంజిబాబు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి సాధించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రశ్నించారు. భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో మంచినీటి పథకం పేరుతో 50 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరించి ఆ భూమిలో మంచినీటి పథకం నిర్మించకుండా ఆ భూములను అంజిబాబు సొంతానికి రిజిస్ట్రేషన్ చేయించుకుని భీమవరం మండలంలోని త్రాగునీటి సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఇదే మోసాన్ని వీరవాసరం మండలంలో కూడా చేయాలని అంజిబాబు ప్రయత్నించినప్పటికీ అక్కడి రైతులు తిరగబడటంతో తనకు ప్రయోజనం లేని మంచినీటి పథకాన్ని ఆయన నిర్మించకుండా, అండలూరు గ్రామంలో చిన్న మంచినీటి చెరువును త్రవ్వి వదిలేశారని అన్నారు. మల్టీప్లెక్స్ వద్ద పార్కింగ్ పేరుతో ఆర్ అండ్ బి రోడ్డును కూడా ఆక్రమించుకుని కోట్లాది రూపాయలను ఆయన అక్రమంగా ఆర్జించారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తులకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేయవద్దని వెల్లడించారు. చంద్రబాబు, ఆయన కూటమి హామీలను ప్రజలు నమ్మితే చివరకు బాధపడాల్సిన పరిస్థితులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించుకుని, మరోసారి భీమవరం ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థినిగా గూడూరి ఉమాబాలను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులపై కన్నేసిన జగన్

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఓ మోసం
- జగన్ పాలనలో ఆస్తులకు ప్రజలకు రక్షణ కరువు
- రాష్ట్రంలోనే పర్చూరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా
- తనపై నమ్మకంతో టిడిపిలో చేరిన వారి గౌరవాన్ని పెంచుతా
- స్థానికంగా అందుబాటులో ఉంటా.. - కంటికి రెప్పలా కాపాడుకుంటా
- తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం ( పర్చూరు ) మే 01 : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తులపై కన్నేసి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉంది జగన్ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో వలపర్ల,మార్టూరు, నాగులపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్కుమ ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి ఆస్తులకు రక్షణ లేకుండా చేశాడని ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు. జగన్నుయ పర్మినెంట్గాచ ఇంటికి పంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రైతుల పాస్బుక్లగపై జగన్ ఫొటోలు ఎందుకని...ఐదేళ్లుండే పాలకుడి ఫొటో శాశ్వత హక్కు పత్రాలపై ఎలా పెడతారని ప్రశ్నించారు. భూమి హక్కుల చుట్టే జగన్ పిచ్చిపిచ్చి నిర్ణయాలెందుకన్నారు. ప్రజల భూములపై జగన్ ప్రైవేట్ సంస్థకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు. కోర్టు పరిధి కూడా తప్పించి సర్వాధికారాలు వాళ్ల పరిధిలో పెట్టుకోవడం ఏమిటన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామన్నారు. రైతు, ప్రజా శ్రేయస్సును మరిచిన ప్రభుత్వం ప్రజలస్తులపై కన్నేయడం సరికాదన్నారు. రైతాంగాన్ని విస్మరించిన ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నీ ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగులకు మొదటి వారంలో వేతనాలు.. ప్రజలకు నిత్యవసర వస్తువులు అందుబాటులో ధరలో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందించేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలంతా కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**అగ్రగామిగా నిలుపుతా....**

పర్చూరు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తనపై నమ్మకంతో వైఎస్ఆర్సిపికి చెందిన నాయకులు కార్యకర్తలు వేలాదిగా వస్తున్నారని వారికి తగిన ప్రాధాన్యతనిస్తూ...వారి గౌరవానికి భంగం కలగకుండా వారు తనపై పెట్టుకుని నమ్మకాన్ని పెంచేలా పనిచేస్తానన్నారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదన్నారు. అవకాశం అధికారం కోసం ఎక్కడి నుంచో వచ్చే వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. తాను లోకల్ అని ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉంటానని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి తన లక్ష్యం అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపేందుకు పనిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రానికి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ కు తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలన్నారు. అధినేత చంద్రబాబు అనుభవం, విజన్ రాష్ట్రానికి అవసరమన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్ నిర్మాణం సాధ్యమన్నారు.

# మద్యం అక్రమాలపై సమగ్ర విచారణ.. అధికారంలోకి రాగానే విషపూరిత బ్రాండ్ల రద్దు

అమరావతి: అధికారంలోకి రాగానే విషపూరిత మద్యం బ్రాండ్లను రద్దుచేస్తామని, మద్యం అక్రమాలపైట్క సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంపద సృష్టించి పేదలకు పంచుతామని, వైకాపా ప్రభుత్వం అమలు చేసిన రూ.10 ఇచ్చి ప్రజల నుంచి రూ.100 లాక్కునే విధానానికి స్వస్తి పలుకుతామని పేర్కొన్నారు. 'మ్యానిఫెస్టో రూపకల్పనలో తెదేపా, జనసేనల భాగస్వామ్యం ఉంది. భాజపా సూచనలూ తీసుకున్నాం. ఎన్డీయే జాతీయస్థాయిలో మ్యానిఫెస్టో ప్రకటించింది. రాష్ట్రస్థాయిలో ఎక్కడా వారు భాగస్వాములు కావడం లేదు. కూటమి మ్యానిఫెస్టోకు కేంద్ర సహకారం సంపూర్ణంగా ఉంటుంది. అందుకే భాజపా నేతలు ఇక్కడికి వచ్చారు. మ్యానిఫెస్టోను పూర్తిగా అమలు చేసే బాధ్యతను జనసేన, తెదేపా తీసుకుంటాయి' అని పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో మంగళవారం ఆయన ఉమ్మడి మ్యానిఫెస్టోను ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.



**రూ.13 లక్షల కోట్ల అప్పులు**

'జగన్కు పాలన చేతకాదు. కానీ డ్రైవర్ సీట్లో కూర్చోబెట్టారు. ఆయన వాహనాన్ని రివర్స్లో తోలుతున్నారు. బుద్ధి ఉన్నవారు ఎవరైనా రివర్స్ టెండరింగ్ చేస్తారా? వైకాపా హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమైనా వచ్చిందా? అభివృద్ధి జరిగిందా? ఇక ఆదాయం ఎక్కడ నుంచి వస్తుంది? అందుకే అప్పులు చేశారు. ఇప్పుడు ఏమీ చేయలేనని చేతులెత్తేశారు. రూ.2.70 లక్షల కోట్లకు బటన్ నొక్కానంటున్నారు. అమరావతిని కొనసాగించి ఉంటే రూ.3లక్షల కోట్లు వచ్చేవి. దానికి బదులు రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశారు. అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, విధ్వంసంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు' అని మండిపడ్డారు.

**భూముల్ని దోచుకునేందుకే.. ఆ యాక్ట్**

'వైకాపా ప్రభుత్వం తెచ్చింది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు... అది జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్. దీన్ని అడ్డుగా పెట్టుకుని ప్రజల భూములు దోచుకోవాలని చూస్తున్నారు. 40-50 ఏళ్లు కష్టపడి సంపాదించుకొన్న ఆస్తులనూ మెడమీద కత్తిపెట్టి రాయించుకున్నారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ను రద్దుచేస్తా' అని హామీ ఇచ్చారు. 'ఊరూరా మంచినీళ్లు దొరకవు కానీ గంజాయి దొరికే పరిస్థితి తెచ్చారు. వందరోజుల్లో గంజాయి, మాదకద్రవ్యాల్ని నియంత్రిస్తాం. ఉచిత ఇసుక విధానం తెస్తాం. విదేశీ విద్యను ప్రారంభించి అందరికీ వర్తింపజేస్తాం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తాం. గ్రామాల నుంచి మండలాలకు, అక్కడి నుంచి జిల్లాలకు, అటు నుంచి పోర్టులు, మార్కెట్లకు రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్కి అధిక ప్రాధాన్యం ఇస్తాం. రాయితీలు ఇస్తాం. పర్యాటకానికి చాలా అవకాశాలున్నాయి. విద్యుత్తు ఛార్జీలు నియంత్రిస్తాం. అవినీతి అరికడతాం. చెత్తపన్ను రద్దు చేస్తాం. ఇంటి పన్నులనూ సమీక్షిస్తాం. పెట్రోలు, డీజిల్ ధరలు, మద్యం ధరల్ని నియంత్రిస్తాం' అని పేర్కొన్నారు.

**రిజర్వాయర్లే కొట్టుకుపోతున్నాయి**

'సాగునీటి ప్రాజెక్టుల్ని నిర్వీర్యం చేశారు. ఇరిగేషన్ మేనేజ్మెంట్ అధ్వానంగా ఉంది. కాలువలు, డ్రెయిన్లు తవ్వలేదు. రిజర్వాయర్లు కొట్టుకుపోతున్నాయి. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే ఏం చేస్తారో చెప్పలేని నిస్సహాయ స్థితి. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మూడుసార్లు కొట్టుకుపోయాయి. పులిచింతల ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయి. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తాం. నదులు అనుసంధానిస్తాం' అని చంద్రబాబు తెలిపారు. 'దేవాదాయ ఆస్తుల కబ్జాల్ని అడ్డుకుంటాం' అని స్పష్టం చేశారు.

**యువతలో నైపుణ్య గణన**

'యువతలో నైపుణ్య గణన చేస్తాం. ఇది దేశంలోనే తొలిసారి. ప్రపంచ మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలు అందిస్తాం. చిన్న, మధ్యతరహా, అంకుర పరిశ్రమలకు రూ.10లక్షల వరకు సబ్సిడీ ఇస్తాం. డిజిటల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకువస్తాం' అని అన్నారు. 'ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలుచేస్తాం. ఇందులో దామాషా ప్రకారం కాపులకు రిజర్వేషన్లు ఇస్తాం. అగ్రవర్ణ పేదలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం. బీసీల హత్య కేసులన్నీ తిరగతోడుతాం. నిందితులకు శిక్ష పడేలా చేస్తాం' అని తెలిపారు.

**తొలిసారిగా రూ.25లక్షల ఆరోగ్య బీమా**

'దేశంలోనే మొదటిసారిగా ఆరోగ్యబీమాను తీసుకొస్తున్నాం. ప్రతి కుటుంబానికీ రూ.25లక్షల బీమా ఇప్పిస్తాం. డిజిటల్హెల్త్కార్డులు ఇస్తాం. చంద్రన్న బీమా పథకంతో సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాదంలో మరణిస్తే రూ.10 లక్షలు ఇస్తాం' అని ప్రకటించారు.

**ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అండ**

'వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగులు చాలా నష్టపోయారు. ఉపాధ్యాయులను నిస్సహాయ స్థితికి తెచ్చారు. వారి హక్కులపై మాట్లాడినందుకు కేసులు పెట్టి సంఘాల నాయకులను అరెస్టు చేయించారు. ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తాం. అది వచ్చేలోపు మధ్యంతర భృతి ఇస్తాం. బకాయిల్ని విడతల వారీగా చెల్లిస్తాం. సీపీఎస్ను కూడా సమీక్షించి సరైన మార్గం చూపించేలా కృషి చేస్తాం. అవుట్సోర్సింగ్, అంగన్వాడీ, పోలీసుశాఖలో ఉండే వారికి మేలు చేస్తాం. వాలంటీర్ల వేతనం రూ.10వేలకు పెంచుతాం' అని స్పష్టం చేశారు.

**రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు**

'ఉచితంగా సోలార్ పంప్సెట్స్ ఏర్పాటుచేసి, వారు ఉత్పత్తి చేసిన విద్యుత్తును వారికిచ్చి.. మిగిలింది గ్రిడ్కు ఇచ్చి డబ్బులు పొందేలా చూస్తాం. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తాం. వ్యవసాయం పరికరాలు, యంత్రాలు రాయితీ మీద ఇస్తాం. కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇస్తాం' అని తెలిపారు.

**ఉద్యోగ కల్పన కేంద్రంగా అమరావతి**

'రాజధాని అమరావతితోనే సంపద సృష్టి సాధ్యం. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తాం. ప్రజల రాజధానిగా మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికీ ఉద్యోగ కల్పన చేసేలా, రాష్ట్రానికి ఆదాయ కేంద్రంగా అమరావతిని మారుస్తాం. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తాం' అని చంద్రబాబు చెప్పారు.

**ఇళ్ల స్థలాలను రద్దుచేయం**

'పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం మంజూరు చేస్తాం. ఇప్పటికే పట్టాలిచ్చినవారికి అవే స్థలాల్లో ఇళు కట్టిస్తాం. ఏ ఒక్కరికీ ఇళ్ల స్థలాన్ని రద్దుచేయం. టిడ్కో గృహాల్ని వెంటనే లబ్ధిదారులకు అప్పగిస్తాం. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని తీసుకొచ్చాం. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళల్లో మొబిలిటీ ఎక్కువ ఉంటుంది. డ్వాక్రా మహిళలకు రూ.10లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం' అని హామీ ఇచ్చారు.

# పర్చూరు టిడిపి లో చేరికల పర్వం

రాయల్ జర్నలిజం( పర్చూరు ) మే 01 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ పర్చూరు ఎమ్మెల్యే మరియు పర్చూరు నియోజకవర్గ ఎన్డియే కూటమి అభ్యర్థి ఏలూరి సాంభశివరావు నాయకత్వం లో పర్చూరు నియోజకవర్గ ప్రజలు తెదేపా లో చేరేందుకు ఎంతో మక్కువ చూపిస్తున్నారు. బుధవారం ఏలూరి సాంభశివరావు సమక్షం లో మార్టూరు నేతాజీ నగర్ నుండి మేకతోటి చిన్న హనుమంతరావు, మేకతోటి వీరాంజనేయులు, గుంటూరు తిరుపతయ్య, గుంటూరు శ్రీనివాసరావు, శానం శంకర్నాథ్, నాగండ్ల వీరాస్వామి, దారా చందు, చింతగుంట్ల అరుణ్ కుమార్, దారా అనిల్ కుమార్, మేకతోటి శివాజీ, పఠాన్ అజీత్, పఠాన్ రహీమా, షేక్ బుజ్జి, షేక్ రఫీ, పర్చూరు నుండి మల్ల రాజు, మల్ల నాగార్జున, మల్ల జయరాజు, మల్ల షాలెం రాజు, మల్ల శివాజీ, మల్ల వెంకటేష్, మల్ల తేజ, ఆవుల వంశీ, ఆవుల గోపి, మల్ల ప్రసాద్, మల్ల శ్రీను, ఆవుల గాంధీ, నల్లబోతుల నాగులు, నల్లబోతుల అబ్రహం, మల్ల నాగేశ్వరరావు, మల్ల పెద్ద నాగరాజు, వలపర్ల గ్రామం నుండి ఆవుల యేసయ్య,మల్ల బాలాజీ, ఆవుల శ్రీను, మల్ల శ్రీను, మల్ల అంకమ్మ, ఆవుల గోపి, మల్ల గోపయ్య, మల్ల నాగేశ్వరరావు, బొజ్జ పుల్లయ్య,





మల్ల చిన్న అంజయ్య, మల్ల రామాంజి, మల్ల శివయ్య, మల్ల వెంకటేశ్వర్లు, మల్ల శ్రీనివాస్, మల్ల గోపి, ఆవుల అంజలి, ఆవుల ఏసమ్మ, ఆవుల సాలెమ్మ, మల్ల ఎర్రకోటమ్మ, మల్ల సునీత, మల్ల శివమ్మ, మల్ల కొండమ్మ, మల్ల వీరమ్మ, నల్లపోతుల మంగమ్మ, మల్ల వెంకటలక్ష్మి, మల్ల కొండయ్య, ఆవుల వెంకటేష్, అదే విధంగా నాగులపాలెం గ్రామం నుండి ఎస్సీ కాలనీ వాసులు ఏజర్ల శ్రీకాంత్, రేటూరి అనిల్, రేటూరి రాజేష్, రేటూరి మహేష్, రేటూరి నరేష్, రేటూరి శ్యామ్, ఏజర్ల నాని తదితరులు పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వీరందరికీ ఏలూరి సాంభశివ రావు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి రాక్షస పాలన నుండి రాష్ట్ర ప్రజలు విముక్తి కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కేవలం చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే అభివృద్ధి చెందుతుందని నమ్మి ఎందరో తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నారన్నారు. ప్రజల ఆదరాభిమానాలను చూస్తే రాబోయేది ఎన్డియే కూటమి ప్రభుత్వమేనని స్పష్టం అవుతుందన్నారు.



# మాటలకందని విషాదమే.. రఫాలో ఇజ్రాయెల్ దాడులపై ఐరాస ఆందోళన

ఐరాస: గాజాలోని రఫా ప్రాంతంపై దాడికి ఇజ్రాయెల్ సిద్ధంగా ఉందని ఐక్యరాజ్య సమితి హెచ్చరించింది. ఇది తీవ్ర విషాదానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గాజాలోకి మానవతా సాయాన్ని అనుమతిస్తున్న ఇజ్రాయెల్.. రఫాపై దాడిని దానితో సమర్థించుకోవద్దని సూచించింది. కాల్పుల విరమణపై ఈజిప్టు రాజధాని కైరోలో ఒప్పందంతో నిమిత్తం లేకుండా రఫాపై దండయాత్ర ఖాయమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. అక్కడ ఉన్న హమాస్ బెటాలియన్లను నాశనం చేసేవరకు తాము విశ్రమించబోమని అన్నారు. ఈ యుద్ధంలో సంపూర్ణ విజయమే తమ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు ప్రపంచ దేశాలు కృషి చేయాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయెల్ను ప్రభావితం చేయగల దేశాలు ఈ విషయంలో చేయగలిగిందంతా చేయాలని కోరారు. దాదాపు 12 లక్షల మంది పాలస్తీనియన్లు రఫాలో తలదాచుకున్నారని తెలిపారు. "రఫాపై భూతల దాడులకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో సంయమనం పాటించాలని ఇజ్రాయెల్కు ప్రపంచ దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఆ ప్రాంతంపై ఆపరేషన్ మాటల్లో చెప్పలేని విషాదాన్ని మిగిలిస్తుంది" అని ఐరాస మానవతా సాయ విభాగం చీఫ్ మార్టిన్ గ్రిఫిత్ వాపోయారు.

**సాయాన్ని సాకుగా చూపొద్దు..**

గాజాలో లక్షలాది మంది ఆకలితో అలమటిస్తున్నారని గుటెరస్ పునరుద్ఘాటించారు. వాళ్లకు మానవతా సాయాన్ని చేరవేసే విషయంలో పురోగతి కనిపిస్తోందని చెప్పారు. అందుకు ఇజ్రాయెల్ నుంచి సహకారం లభిస్తోందని చెప్పారు. కానీ, దీన్ని సాకుగా చూపి రఫాపై దాడులను సమర్థించుకునే ప్రయత్నం చేయొద్దని సూచించారు. అలాగే సాయం అందిస్తున్న సంస్థలు, కేంద్రాలు, సిబ్బందిని లక్ష్యంగా చేసుకోవద్దని కోరారు.

**మరింత దయనీయ పరిస్థితులు..**

మే నాటికి ఉత్తర గాజాలో దుర్భిక్ష పరిస్థితులు తప్పవని మార్చిలో ఐరాస నివేదిక ఒకటి హెచ్చరించింది. జులై నాటికి అది మొత్తం గాజాకు విస్తరిస్తుందని తెలిపింది. ఉత్తర ప్రాంతంలో ఇప్పటికే ఆకలి, వ్యాధులతో మరణిస్తున్నారని గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘోరాన్ని నిలువరించేందుకు ఇజ్రాయెల్పై అమెరికా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయెల్, హమాస్ వెంటనే ఒక ఒప్పందానికి రావాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే గాజాతో పాటు ప్రాంతీయంగా పరిస్థితులు మరింత దయనీయంగా మారుతాయని హెచ్చరించారు. గాజాలోకి మానవతా సాయాన్ని పెంచడంపై నెతన్యాహుతో బుధవారం చర్చిస్తానని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ తెలిపారు.

# 'ఆయుధాలు అప్పగించేదే లేదు..!' ఆర్మీని అడ్డుకున్న మహిళలు

ఇంఫాల్: స్థానికుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను తరలించేందుకు ప్రయత్నించిన సైన్యాన్ని వందలాది మంది మహిళలు అడ్డుకోవడంతో మణిపుర్లో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. వారిని చెదరగొట్టేందుకు గాల్లోకి కాల్పులు జరిపినా ఫలితం లేకపోయింది. అధికారుల వివరాల ప్రకారం... బిష్ణుపుర్ జిల్లాలోని కుంభీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సైనిక సిబ్బంది.. ఆయుధాలు, మందుగుండు సామగ్రితో కూడిన రెండు వాహనాలను అడ్డుకున్నారు. ఇది గమనించిన వాహనాల్లోని వారు వాటిని అక్కడే వదిలేసి పరారయ్యారు. కొద్దిసేపటికే మీరా పైబీ బృందానికి చెందిన వందలమంది మహిళలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ ఆయుధ సామగ్రి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది మేలో మొదలైన అల్లర్లు ముగిసేవరకు ఎలాంటి ఆయుధాలు జప్తు చేయొద్దన్నారు. ఈక్రమంలో రోడ్డును దిగ్బంధించి ఆర్మీ కాన్వాయ్ను కదలనీయకుండా అడ్డుకున్నారు. వారిని చెదరగొట్టేందుకు బలగాలు గాల్లో కాల్పులు జరిపినా ఫలితం లేకపోయింది. ఈమేరకు సమాచారం అందుకున్న రాష్ట్ర పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ ఆయుధాలను పోలీసులకు అప్పగిస్తామని సైనిక సిబ్బంది చెప్పడంతో మహిళలు శాంతించారు. "కుంభీ వంటి సరిహద్దు ప్రాంతంలో కాపలాగా ఉన్న గ్రామ వాలంటీర్ల వద్ద నుంచి ఆయుధాలను జప్తు చేయడం వల్ల.. చురాచాంద్పుర్ జిల్లా పక్కనే ఉన్న కొండ ప్రాంతాల నుంచి సాయుధ మిలిటెంట్లు దాడులు చేసే అవకాశం ఉంది" అని మహిళా నిరసనకారుల నాయకురాలు జయ ఖగెన్బామ్ తెలిపారు. ఇదిలాఉండగా.. ప్రస్తుతం సాధారణ పరిస్థితి నెలకొందని, సైనిక సిబ్బంది ఘటనా స్థలం నుంచి వెనుదిరిగారని అధికారులు తెలిపారు.




# కూటమి ప్రభుత్వంలో వంగవీటి రాధాకృష్ణకు కీలక పదవి !



అమరావతి : వంగవీటి రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా ప్రచారం చేస్తున్నారు. దెందలూరు సభలో వంగవీటి రాధాకృష్ణను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన ఏమీ ఆశించకుండా పార్టీ కోసం పని చేస్తున్నారని ఏ నియోజకవర్గానికి వెళ్లమంటే అక్కడకు వెళ్తున్నారన్నారు. ఆయన సేవలకు తగిన గుర్తింపు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వంగవీటి రాధాకృష్ణ స్పీచ్ అదిపోయే స్పీచ్ ఇచ్చారు. జగన్ పై పంచ్లు వేశారు. నిజానికి వంగవీటి రాధాకృష్ణను వైసీపీలో చేర్చుకునేందుకు చేయని ప్రయత్నాలు లేవు. ఆయనను అవమానించి వెళ్లగొట్టిన తర్వాత ఈ ఎన్నికలకు ముందు పరిస్థితి బాగోలేదని పెద్ద పెద్ద ఆఫర్లు ఇచ్చి ఆయనతో చర్చలకు కొడాలి నాని, పేర్ని నాని, మిధున్ రెడ్డి, పెద్దిరెడ్డి వంటి వారిని పంపారు. కానీ వంగవీటి రాధాకృష్ణ మాత్రం ఎవరి మాటల్ని వినలేదు. చంద్రబాబుతోనే ఉన్నారు. తనపై పదే పదే పుకార్లు పుట్టించినా ఆయన నిమ్మళంగా ఉన్నారు. తాను స్పందిస్తే ఇంకా ఎక్కువ ప్రచారం చేస్తారని తన స్టైల్లోనే చేతలతోనే తన రాజకీయ పయనం గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసేందుకు చంద్రబాబునాయుడు ఆఫర్ ఇచ్చారని చెబుతారు. అయితే బెజవాడ సెంట్రల్ నుంచి బొండా ఉమ ఉన్నారు. ఆ సీటు కాకున్న పెడన లేదా మచిలీపట్నం లోక్ సభ నుంచి తియనా కూటమి తరపున పోటీ చేయమని ఆఫర్ ఇచ్చారు. కానీ ఈ ఎన్నికల్లో పోటీకి ఆయన పెద్దగా ఆసక్తి చూపించలేదు. కానీ ప్రచారం మాత్రం ఉధృతంగా చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన కూడా టీడీపీ స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. ఆయనకు రాష్ట్ర వ్యాప్త గుర్తింపు ఉంది. అందుకే విస్తృతంగా పర్యటిస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎన్నికల నియమాలను అధికారులు పాటించాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 01 : ఎన్నికలు సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత పోలింగ్ అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు ఎస్ ఎఫ్ ఎస్ పర్చూరు ఉన్నత పాఠశాలలో పి ఓ, ఏపీ ఓ లకు బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. తదుపరి పర్చూరులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ఇందిరా కాలనీలోని 138, 139 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. గత ఎన్నికలలో పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈవీఎం యంత్రాల వినియోగం, ఓటింగ్ విధానంపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. పోలింగ్ సమయంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ముందుగా పసిగట్టి పరిష్కరించుకోవాలన్నారు. తమ పరిధిలో లేని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలన్నారు. సందేహాలను నివృత్తి చేసుకొని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట పర్చూరు రిటర్నింగ్ అధికారి జి.రవీందర్, తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం




రాయల్ జర్నలిజం( జె. పంగులూరు) మే 01 : మండలంలోని పంగులూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన 40 కుటుంబాలు బుధవారం ముప్ప వరం లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మంచి మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు. జజ్జర వెంకటరావు నాగరాజు,కృష్ణ,చంద్రసేన,విక్రమ్ కీర్తిపాటి పవన్ కుమార్,తెలగతోటి అనిల్,సునీల్,సురేష్ కీర్తిపాటి శివకుమార్, వంశీ, దాసరి రాంబాబు బొల్లా రామకృష్ణ,మేక విజయ్,బొల్లా అనిల్,కంకణాల వీరాంజనేయులు,విప్పర్ల అరుణ్ కుమార్ కట్టవంసి నూతలపాటి హరికృష్ణ,బొల్లా రవిచంద్ర,సింగరకొండ,కణతం విష్ణు,మూకిటి శ్రీహరి, ప్రశాంత్,జంగా రాంబాబుతదితరులు పాల్గొన్నారు. వారందరినీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకోండి



రాయల్ జర్నలిజం(కారంచేడు) మే 01 : కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ పర్చూరు ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మరలా గెలిపించాలంటూ ప్రజలను కోరారు. టిడిపి గెలిస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం మరల టిడిపిని గెలిపించుకోవాలని అన్నారు. ఆకుపచ్చని పర్చూరు ఆధునిక పర్చూరు అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అంధకారంలోకి వెళ్లిందని అన్నారు. సంక్షేమం పథకాల పేరుతో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దోచారని మండిపడ్డారు. పర్చూరు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కంభంపాటి నరేంద్ర, ఏడవ వార్డు మెంబర్ పాతూరి ఆదిలక్ష్మి, పాతూరి శివరాం, విలేకర్ శీను, బోయిన శీను, బోడావుల గన్ను, యార్లగడ్డ సాయి కృష్ణ, బోడావుల రామచంద్రరావు, పేర్ని ఆంజనేయులు, జాలయ్య, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 01 : అక్రమ రీతిలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని సెబ్ సిఐ తెలిపారు. డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఆదేశాలమేరకు తమకు అందిన సమాచారం మేరకు బుధవారం పిట్టలవాని పాలెం మండలం చందోలు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మున్నంగి వెంకట శివ రామ కృష్ణ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, అక్కల శివ కృష్ణారెడ్డి అనే ముగ్గురు వ్యక్తులను ఛందోలు గ్రామం లోని పాత అన్సార్ థియేటర్ పక్కన గల నందిముల్లాయపాలెం వెళ్ళే రోడ్డు వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి షుమారు 98 మద్యం సీసాలను మరియు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారి పై కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలిపారు.

# కార్మిక ఐక్యతను సమర్థవంతంగా కాపాడుకోవాలి




రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 01 : పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చడానికి కార్మికులు ఒక్కరే కాకుండా రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఉపాధ్యాయులు ,ఉద్యోగులను సైతం ఉద్యమాలకు కదిలించాలని, శ్రమ చేసే మనుషులని ఎదురు తిరగనివ్వకుండా అణచిఉంచే కార్యక్రమం పాలకవర్గాలతో పాటు నడిచే కొన్ని ట్రేడ్ యూనియన్లు కూడా కార్మికులను అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నాయని,ఈ దుర్మార్గ ప్రయత్నాన్ని కార్మిక వర్గం అప్రమత్తంగా ఎదుర్కోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మేకల ప్రసాద్ అన్నారు. బుధవారం బాపట్ల మండలం వెదుళ్ళపల్లి పంచాయితీలోని కొల్లా వెంకయ్య కాలనీలో సిపిఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ బాపట్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక వర్గ దీక్ష దినం 138వ మే డే కార్యక్రమాన్ని పిఓడబ్ల్యు బాపట్ల మండల అధ్యక్షులు కొండ అన్నమ్మ మే డే జెండాను ఆవిష్కరించారు, డ్రైవర్స్ కాలనీలో సీనియర్ నాయకులు పామంజి పోలమ్మ జెండాను ఆవిష్కరించారు అనంతరం అన్నమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మేకల ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పరిపాలన చేసే ప్రభుత్వానికి శ్రామికులు కట్టే పన్నులు, శ్రామికులు శ్రమే. పెట్టుబడిదారుడు కట్టే పన్నులు కూడా శ్రామికుల శ్రమేఅన్నారు. పెట్టుబడిదారుడు పాలించే ప్రభుత్వాలకి కట్టవలసిన పన్నులు ఎగ్గొడతాడు ప్రభుత్వానికి చూపించవలసిన లెక్కలు ఏమి చూపించడని అన్నారు. భూములు దోపిడీదారులకే ఆస్తులుగా ఈ వ్యవహారం అంతా ఇలా చెక్కుచెదరకుండా జరిగిపోయేలాగా చూడడమే ప్రస్తుత ప్రభుత్వాలకి అవసరమైన పరిపాలనని అన్నారు. కనుకనే దేశంలో సంపూర్ణ పేదరికం, సాపేక్ష పేదరికం, పరిస్థితి వలన పేదరికం, తరతరాల పేదరికం, గ్రామీణ పేదరికం పట్టణ పేదరికం కొనసాగుతుందని అసహనం వ్యక్తం చేశారు. వీటి నిర్మూలనకి గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్టణ ఉపాధి హామీ పథకాలు వేతన ఉపాధి హామీ పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినప్పటికీ వీటి ద్వారా శ్రామికుల ఆర్థిక అభివృద్ధికి గొర్రెతో ఒక బెత్తెడు లాగానే ఉన్నదని అన్నారు. ప్రపంచ దేశీయ మార్కెట్ పోకడలకు అనుగుణంగా శ్రామికులకు ఉపాధి హార్దిక తోడ్పాటు లేదని అన్నారు కనుక పేదరిక నిర్మూలనకు రంగనాథన్, స్వామినాథన్ తదితర ఆర్థికవేత్తలు ప్రభుత్వాలకి అనేక సూచనలు చేసినప్పటికీ ప్రభుత్వాలు ఈ సూచనలు గౌరవించి ఆచరణలో పెట్టకపోవడం వలన శ్రమజీవులు బ్రతుకు భద్రత కోసం వలసలు పోతున్నారని అన్నారు పోరాటాలే శ్రమజీవుల బ్రతుకులు మార్చుతాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోబాపట్ల కార్యదర్శి మువ్వల పల్లవి, ఐఎఫ్టియు నాయకుడు ఎ. శ్రీను ఏకేఎంఎస్ నాయకులు ఎంపీ రంజాన్ పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు జె.కల్పన . పి.ఓ.డబల్యు జిల్లా నాయకులు పలివెళ్ళ శివపార్వతి, పి.ఓ.డబల్యు నాయకులు నాగూర్ బి వెంకాయమ్మ, పి.డి.ఎస్.యు నాయకులు విజయ్ తదితరులు పాల్గొని మాట్లాడినారు.

## కార్మికుల అభ్యున్నతితో దేశ అభివృద్ధి సాధ్యం



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 01 : కార్మికుల అభ్యున్నతికోసం అన్ని ప్రభుత్వాలు పాటు పడాల్సిన ఆవశ్యకత ఉందని బాపట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు అన్నారు.బాపట్ల పట్టణంలోని స్థానిక ఎఫ్.సి.ఐ గోడౌన్ లో ఉన్న కార్మికుల వద్దకు గంట అంజిబాబు వెళ్లి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్మికులకు గంట అంజిబాబు మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా అంజిబాబు మాట్లాడుతూ ముందుగా కార్మికులందరికీ ప్రపంచ 138వ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలసి కార్మికులను తీవ్రస్థాయిలో ఇబ్బంది పెడుతున్నారని అంజి బాబు పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులను పూర్తిస్థాయిలో అనగదొక్కుతూ కేవలం అదాని, అంబానీ లకు మాత్రమే వత్తాసు పలుకుతూ వారితో స్నేహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి అయిన తనకు సహకరించాలని గంట అంజిబాబు కార్మికులను కోరారు ఎందుకంటే కార్మికులకు ఎప్పుడు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించిన తేనేటి శిరీష



రాయల్ జర్నలిజం(జె. పంగులూరు) మే 01 : మండలం లోని అలవాలపాడు, కోప్పరపాడు గ్రామంలో ఉమ్మడి కూటమి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ కు మద్దతుగా వారి సతీమణి తెన్నేటి శిరీష ఎన్నికల ప్రచారం నిర్వహించారు, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని తల్లికి వందనం మహిళాశక్తి, ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దడం, కాలనీ లో డ్రైనేజిలు,తాగునిటీ, సమస్యలు పేద ఆడపిల్లలు చదువు విషయంలో ప్రత్యేక సొరవ తీసుకోని ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేస్తావని చెప్పేరు మన ప్రకాశం జిల్లా ఒంగోలు డైరీ ని నాశనం చేసి పాడి రైతులకు సరైన ధరలు లేక గేదెలను అమ్ముకునే పరిస్థితికి కారణం జగన్ రెడ్డి అని తెన్నేటి శిరీష అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, మండలపార్టీ మాజీ కార్యదర్శి తెలగతోటి రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మంద అమోస్, అమర్తపూడి చిన్న, మునలయ్య, మాజీ ప్రసిడెంట్ దాసు,దావీదు, జంద్రజుపల్లి రమేష్, పునాటి రామాంజినేయులు, శ్రీనివాసరావు,మరియు తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారిన ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ సెంటర్ల స్వరూపం

రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 01 : గతంలో మాదిరిగా ఎంప్లామెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం నేరుగా కార్యాలయానికి వచ్చి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని జిల్లా ఉపాధి కల్పన అధికారి విష్ణు మూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజి ఉత్తీర్ణులైన వారు ఇంటి నుంచే రిజిస్ట్రేషన్ కోసం అప్లై చేసుకోవచ్చని సూచించారు. %షుఘ.వఎజూశ్రీశీఎవత్.ఖజూ.స్త్రశీజ.ఱఅ% సైట్ ను సందర్శించి సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. వెబ్ పోర్టల్ లోకి వెళ్లి మొబైల్ నెంబర్, ఈ మెయిల్, ఆధార్ నంబర్లను ఇచ్చి లాగిన్ కావాలన్నారు. తరువాత పూర్తి వివరాలను నింపితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఆన్లైన్ లోనే అప్రూవ్ చేయడం జరుగుతుంది. కాబట్టి వెబ్ పోర్టల్ నుండే ఎంప్లాయ్ మెంట్ కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. అలాగే ఈ సైట్ నుంచి జాబ్ మేళాల సమాచారం కూడా అభ్యర్థులకు నేరుగా చేరుతుందన్నారు. రెన్యువల్ కూడా ఆన్లైన్ పోర్టల్ లోనే చేసుకోవచ్చు అన్నారు. ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్ కోసం అప్లై చేసిన 48 గంటలలోపు ఎంప్లాయిమెంట్ కార్డు జెనరేట్ అవుతుంది. కాబట్టి యువతీ, యువకులు, ఈ ఆన్లైన్ ఎంప్లాయిమెంట్ పోర్టల్ ని సద్వినియోగపర్చుకోవాలి అని ఎంప్లాయిమెంట్ అధికారి తెలిపారు. ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా, పైన తెలిపిన వెబ్ పోర్టల్ నుండే రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ఎంప్లాయ్ మెంట్ కార్డును పొందడంతో పాటుగా ఉద్యోగ సమాచారం కూడా తెలుసుకోవచ్చని తెలిపారు.

## తెదేపా లో పలువురు కాపు సామాజికవర్గ నేతలు చేరిక



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 01 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ బాపట్ల వైసిపి కి భారీ షాక్ తగిలింది. గత కొంతకాలంగా వైసిపి కి దూరంగా ఉన్న సీనియర్ వైసిపి నాయకులు నరాలశెట్టి ప్రకాశ రావు పలువురు కాపు కాపు సామాజికవర్గానికి చెందిన మాజీ కౌన్సిలర్లతో కలిసి బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షం లో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం-బిజేపి-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరెంద్రవర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. చంద్రబాబు నాయుడు వారందరికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో నరాలశెట్టి ప్రకాశరావు తో పాటు కోటికలపూడి సురేష్, మాజీ కౌన్సిలర్ సాంబు, బాపట్ల మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ ధర్మారావు,అవినాష్ నాయుడు ఉన్నారు.

## మునిగిపోతున్న పర్యాటకులను రక్షించిన పోలీసులు

### సూర్యలంక తీరం వద్ద చోటుచేసుకున్న ఘటన



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 01 : ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో సముద్ర తీర ప్రాంతానికి యాత్రికులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా లోని వాడరేవు, సూర్యలంక సముద్రతీరంలో జిల్లా పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ క్రమంలో బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన 20 సంవత్సరాల వయస్సు గల వేశం భాను ప్రకాష్, 18 సంవత్సరాల వయస్సు గల గాలి కిరణ్ బాబు లు వారి స్నేహితులతో పాటు సూర్యలంక సముద్రతీరానికి విహారయాత్రకు వచ్చారు. వీరు సముద్రంలో మునుగుతూ పోలీస్ హెచ్చరికలను పెడచెవిన పెట్టి లోతుకు వెళ్ళడంతో ఒక్కసారిగా వచ్చిన భారీ అలల తాకిడికి వీరు ఇరువురు సముద్రంలో మునిగిపోతుండగా అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది మరియు గజ ఈతగాళు వెంటనే స్పందించి సముద్రంలోకి వెళ్లి మునిగిపోతున్న ఇద్దరు యువకులను రక్షించి ఒడ్డుకు చేర్చి ప్రథమ చికిత్స అందజేసి వారి ప్రాణాలను కాపాడారు. తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్ళి ఇద్దరు యువకుల ప్రాణాలను రక్షించిన కానిస్టేబుల్ ఎన్.నాగరాజు, హెూం గార్డు లు ఎన్.నరసింహ మూర్తి, శ్రీనివాసరావు, నాగరాజు, గజ ఈతగాళ్ల సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఆంజనేయులు, శివ కోటేశ్వరరావు లను యాత్రికులు అభినందించారు. సూర్యలంక సముద్రతీరంలో యాత్రికుల రక్షణ కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని సముద్ర తీరాలకు విహారానికి వచ్చిన యాత్రికులు పోలీస్ వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సముద్రం ఏ సమయంలో ఏ విధంగా ఉంటుందో సామాన్య ప్రజలకు తెలియదన్నారు. సముద్రం ఆటుపోట్లకు గురి అవుతున్న సమయంలో, అలల తాకిడి ఎక్కువగా ఉన్న సమయంలో, యాత్రికులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళుతున్న సమయంలో పోలీస్ వారు ముందుగానే హెచ్చరిస్తూ ఉంటారన్నారు. పోలీస్ వారి హెచ్చరికలను పెడచెవిన పెట్టి ప్రవర్తిస్తే ప్రాణం మీదికి తెచ్చుకున్నట్లేనన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలో మునగరాదన్నారు. పోలీస్ వారు సూచించే సూచనలు హెచ్చరికలు యాత్రికుల యొక్క శ్రేయస్సును ఉద్దేశించి చేసేవేనని, వాటిని పాటిస్తూ మీ విహారయాత్రను ఆహ్లాదకరంగా ముగించుకోవాలన్నారు

## అత్యంత పారదర్శకంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 01 : పోలింగ్ కేంద్రాలకు అత్యంత పారదర్శకంగా ఓటింగ్ యంత్రాలను కేటాయించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రంజిత్ భాషా తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్, ఖాజన్ సింగ్ సమక్షంలో బుధవారం రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ నిర్వహించారు. బాపట్ల పార్లమెంటు పరిధిలోని 1,766 పోలింగ్ కేంద్రాలకు 2,166 బ్యాలెట్ యూనిట్లు, 2,166 కంట్రోల్ యూనిట్లు, 2,528 వివిప్యాట్స్ యంత్రాలను ర్యాండమైజేషన్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కేటాయించారు. 7 అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు ఆన్లైన్ ద్వారా ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు చేపట్టిన ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల పరిశీలకులు పర్యవేక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, బరిలో ఉన్న అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఎలా పుట్టింది.. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు..?

అమరావతి : ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు జరుగుతుంటాయి.. కానీ, కొన్ని చిరస్థాయిగా నిలిచిపోతాయి.. దానికి ప్రధాన కారణం.. ఆ ఉద్యమం సాధించిన ఫలితమే అని చెప్పాలి.అలాంటిదే మేడే.. ప్రపంచ కార్మిక దినోత్సవంగా మే 1వ తేదీన అన్ని దేశాల్లో జరుపుకుంటున్నారు.. అసలు మేడే ఎలా వచ్చింది.. ఎందుకు పుట్టింది.. అది ఏం సాధించింది? అనే విషయాల్లోకి వెళ్తే.. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి..! పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప..!' అంటూ మార్క్సిస్టు నేత కార్ల్‌మార్క్స్ ఇచ్చిన నినాదంతో.. ప్రపంచ కార్మికులు ఉత్తేజంగా ముందుకు సాగారు.. 1886కు పనిగంటలు 18 గంటలు, 16 గంటలుగా అమల్లో ఉండేవి.. కార్మికుల శ్రమను యజమానులు దోచుకునేవారు.. గంటల తరబడి పనిచేసి కార్మికులు తీవ్రమైన అనారోగ్యం బారినపడేవారు.. అయితే, ఈ దోపిడీ విధానం పోవాలంటూ ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు ప్రారంభించారు.. అమెరికాలోని చికాగో సిటీ గడీలలో, కారా?నాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ఆందోళనకు దిగారు.. దీంతో అక్కడి యాజమానులు, భూస్వాములు కలిసి కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారిని పొట్టున పెట్టుకున్నారు. వందలాది మంది కార్మికులను దారుణంగా చంపివేశారు. ఆ రక్తపు మడుగులోంచి కార్మికుల్లో ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగురవేశారు.దీంతో.. అప్పటి నుంచి మే 1ని ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే)గా జరుపుకుంటున్నారు. అనేకమంది తమ ప్రాణాలను అర్పించి.. శ్రమదోపిడీపై విజయం సాధించారు.. దీంతో, 1886 మే 1వ తేదీ నుంచి 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ప్రతీ ఏడాది మే 1వ తేదీని మేడేగా జరుపుకుంటారు.. మేడే అంటే కార్మికుల పండుగ. అన్ని వర్గాల కార్మికులు ఎంతో ఆనందంగా, సంతోషంగా ఈ రోజు ఉత్సవాలను జరుపుకుంటారు. ప్రతీ పరిశ్రమ, ప్రతీ కంపెనీ, ప్రతీ సంస్థ దగ్గరే కాదు.. ఊరువాడా కూడా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ.. వారి పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ.. ఎన్నో రకాల పాటలు వచ్చాయి.. వస్తూనే ఉన్నాయి.. పనిగంటల పోరాటంలో పుట్టిన ఎర్రజెండా.. ఇప్పటికీ..




ఎప్పటికీ.. కార్మికులు ఉన్నంత కాలం ఎగురుతూనే ఉంటుంది. ఇక, మే దినోత్సవం లేదా మే డే ప్రతి సంవత్సరం మే 1 వ తేదీన జరుపుకునే స్మారక దినం. అన్ని ప్రభుత్వాలు దీనిన సెలవు దినగంగా ప్రకటించాయి.. చాలా దేశాలలో మే దినం, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంగా.. కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతకు ప్రతీకగా జరుపుకుంటారు.అయితే, యాంత్రికయుగం రాకముందు కార్మికులు గంటలకొద్దీ పనిచేసేవారు.. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. ఇక, భారత్‌లో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదని చెబుతుంటారు. ఇక, 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది.

# ఒకటో తేదీన అందని పెన్షన్లు- మేడే ఎఫెక్ట్‌తో బ్యాంకుల మూత..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో పెన్షనర్లకు ఇవాళ పెన్షన్ అందలేదు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లను ఈసీ దూరం పెట్టిన నేపథ్యంలో బ్యాంకు ఖాతాలు ఉన్న వారికి బ్యాంకుల్లో ప్రభుత్వం ఈ మొత్తాల్ని క్రెడిట్ చేస్తోంది.అలాగే బ్యాంకు ఖాతా లేని వారికి, బ్యాంకులకు వెళ్లలేని వారికి ఇంటి వద్దే పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. కానీ ఇందులోనూ ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి కారణం బ్యాంకులకు ఇవాళ మేడ్ సెలవు కావడమే.రాష్ట్రంలో ఇవాళ పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించినా.. పలు చోట్ల ముందుజాగ్రత్తలు తీసుకోకపోవడంతో జనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ఇవాళ మేడే సెలవు కావడంతో బ్యాంకులకు వెళ్లి పింఛన్ దారులు తమకు రావాల్సిన పెన్షన్ మొత్తాన్ని తీసుకునే పరిస్థితి లేకుండా పోతోంది. వీరిలో చాలా మంది ఏటీఎం కార్డులు లేకపోవడం, ఉన్నా ఎలా తీసుకోవాలో తెలియకపోవడం వంటి కారణాలతో నేరుగా బ్యాంకులపైనే ఆధారపడుతున్నారు.అలాగే దివ్యాంగులు, మరికొన్ని బ్యాంకులకు వెళ్లలేని వారికి ఇంటింటికీ పెన్షన్ పంపాలని భావించినా బ్యాంకులకు సెలవు కావడంతో ఆ మొత్తాలు డ్రా చేసే



పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఇవాళ అందాల్సిన పెన్షన్ వారికి అందడం లేదు. దీంతో వీరిలో కొందరు సచివాలయాల వద్దకు వెళ్తున్నారు. అక్కడ వీరికి సమాధానం చెప్పే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో వీరంతా పెన్షన్ల కోసం రేపటి వరకూ వేచి చూడాల్సిందే. బ్యాంకులకు వెళ్లలేని వారికి ఎల్లుండి నుంచి పెన్షన్లు ఇంటి వద్ద పంపిణీ చేస్తామని అధికారులు చెప్తున్నారు.

# మ్యానిఫెస్టో ప్రకటన తర్వాత జగన్ గ్రాఫ్ ఎలా ఉందంటే..?



అమరావతి : ఏపీలో ఎన్నికల వేడి మరింత పెరిగింది. నామినేషన్ల ఘట్టం ముగియడంతో నేతలందరూ కూడా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నెల 13న ఎన్నికలు జరగనుండగా, జున్ 4న ఫలితాలు వెలువడునున్నాయి.ఈక్రమంలో పార్టీల అధినేతలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో ప్రధాన పార్టీలన్నీ కూడా తమ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేశాయి. ముఖ్యంగా అధికార వైసీపీ మ్యానిఫెస్టో కోసం సామాన్య ప్రజలతో పాటు రాజకీయ విశ్లేషకులు, మేధావులు ఎంతో అతృతుగా ఎదురు చూశారు.ఇదే సమయంలో వైసీపీ మ్యానిఫెస్టో విడుదల జాప్యం కావడంతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో నవరత్నాల పేరిట ప్రజలకు సంక్షేమ పథకాలు జగన్ అందించారు. ఈసారి అంతకు మించి సంక్షేమం ఉంటుందని అంతా భావించారు. అయితే గత ఐదు సంవత్సరాలుగా అమలు చేస్తోన్న నవరత్నాలను మరింత మెరుగ్గా అమలు చేస్తామని జగన్ ప్రకటించారు. గత మ్యానిఫెస్టోకే కొద్దిపాటి కేటాయింపులు పెంచి.. చిన్న చిన్న మార్పులతో కొత్త మ్యానిఫెస్టోను ప్రకటించారు.వైసీపీ మ్యానిఫెస్టోలో డ్వాక్రా రుణాలు, వ్యవసాయ రుణమాఫీ ఉంటుందని చాలామంది భావించారు. అయితే జగన్ వాటి ప్రస్తావనే తీసుకురాలేదు. వాస్తవానికి మ్యానిఫెస్టో ప్రకటనకు ముందు వైసీపీ గ్రాఫ్ ఒకలా ఉంది. కానీ ప్రకటించాక మరోలా ఉందనే మాట వినిపిస్తోంది. మ్యానిఫెస్టో విడుదల తర్వాత వైసీపీలోనే ఒక రకమైన చర్చ సాగుతుంది. జనం నుంచి కూడా టాక్ మారిపోయిందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే టీడీపీ, జనసేన మ్యానిఫెస్టో కూడా అంతంత మాత్రంగానే ఉండటం వైసీపీకి కలిసి వచ్చే అంశం. టీడీపీ, జనసేన మ్యానిఫెస్టో ప్రజల నుంచి పెద్దగా స్పందన లభించడం లేదు.బీజేపీ సైతం ఈ ఉమ్మడి మ్యానిఫెస్టోకు దూరంగా ఉండటం కూటమికి ఇబ్బందికరంగా మారింది. మ్యానిఫెస్టో ప్రకటన తర్వాత జగన్ గ్రాఫ్ కొంత తగ్గిందనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నప్పటికి..పథకాలన్నింటికి కూడా వ్యయాన్ని పెంచడం అధికార పార్టీకి కలిసి వచ్చే అంశంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.మరోవైపు జగన్ అమలు అయ్యే హామీలు మాత్రమే ఇచ్చారని.. చేయలేని హామీలను జగన్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చలేదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను బట్టే జగన్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని వైసీపీ నేతలు చెబుతున్నారు. చంద్రబాబు మాదిరిగా తాము దొంగ హామీలు ఇవ్వలేదని..ప్రజలు కచ్చితంగా జగన్ వైపే ఉన్నారని..అధికారంలోకి వచ్చేది తామే అని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల సంఘం కీలక నిర్ణయం.. మాజీ సీఎం పోటీ చేస్తున్న ఆ నియోజకవర్గంలో పోలింగ్ తేదీ మార్పు




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలుజరుగుతున్న విషయం తెలిసిందే. ఏడు విడతల లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఇప్పటిదాకా రెండు విడతల పోలింగ్ పూర్తి అయింది.మొదటి విడతలో 102 నియోజకవర్గాల్లో..రెండో విడతలో 88 నియోజకవర్గాల్లో పోలింగ్ పూర్తయింది. ఈ రెండు విడతల్లో పోలింగ్ శాతాన్ని భారత ఎన్నికల సంఘం మంగళవారం అధికారికంగా విడుదల చేసింది. ఏప్రిల్ 19న జరిగిన తొలి విడతలో 66.14 శాతం పోలింగ్, ఏప్రిల్ 26న జరిగిన రెండో విడతలో 66.71 శాతం నమోదైనట్టు ఎన్నికల సంఘం తెలిపింది. అయితే ఇదిలాఉంటే, లోక్ సభ ఎన్నికల తేదీపై ఎన్నికల సంఘం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారం మూడో దశలో భాగంగా మే 7వ తేదీన జరగాల్సిన జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరీ పోలింగ్ ను మే 25వ తేదీకి మార్చుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వాతావరణ ప్రతికూలత, కమ్యూనికేషన్, ప్రచారానికి ఏర్పడుతున్న అవాంతరాలు కారణంగా ఎన్నికల తేదీలో మార్పు చేయాలని జమ్మూకశ్మీర్ లోని పలు రాజకీయాల పార్టీలు చేసిన విజ్ఞప్తి మేరకు 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 56 కింద ఎన్నికల తేదీని సవరించినట్టు ఈసీఐ ఆ ప్రకటనలో తెలిపింది.మరోవైపు, అనంతనాగ్-రాజౌరీ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న జమ్మూకశ్మీర్ మాజీ సీఎం, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఈసీ నిర్ణయాన్ని తప్పుపట్టారు. ఇది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా పరిహసించడమేనని అన్నారు. ఈసీ నిర్ణయం వేలాది మంది ప్రజల ఓటింగ్ హక్కులను కాలరాయ డమేనన్నారు.

# ఎన్నికల వేళ విస్తృత తనిఖీలు


శ్రీకాకుళం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇటీవల నగదు, మద్యం, బంగారం, వెండి వంటివి సీజ్ చేస్తున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. ఎన్నికల వేళ తనిఖీలు కూడా ముమ్మరం చేశారు. సోమవారం విశాఖ నుంచి వస్తున్న ఒక బస్సులో రూ.28.50 లక్షలు నగదు దొరకడంతో, జిల్లాలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి ఇప్పటివరకు అక్రమంగా తరలిస్తున్న వాటిని ఏవేవి ఎంత మొత్తంలో స్వాధీనం చేసుకున్నారనే విషయాలు ఒక్కసారి పరిశీలిద్దాం.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 28వ తేదీ వరకు ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న వారి నుంచి రూ.1,30,18,920 నగదును సీజ్ చేశారు. రూ.50 వేలు కంటే ఎక్కువ మొత్తంలో నగదును తమతో పాటు ఎవరైనా తీసుకెళ్లాలంటే వాటికి సంబంధించి బ్యాంకుల నుంచి ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఆ నగదును సీజ్ చేసే అధికారం ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఉంటుంది. ఈ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తారు. అన్ని ఆధారాలు సమర్పిస్తే జిల్లాలోని గ్రీవెన్స్ కమిటీ దీన్ని రిలీజ్ చేసే అవకాశం ఉంది. ఇక బంగారం విషయానికొస్తే 2,901 గ్రాముల బంగారాన్ని ఇప్పటివరకూ స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1,36,80,284గా ఉంది. రూ.14,41,669 విలువైన 26,581 గ్రాముల వెండిని కూడా స్వాధీనం చేసుకున్నారు.రూ.74 లక్షల విలువైన మద్యం స్వాధీనం ఎన్నికల వేళ నిత్యం చర్చకు వచ్చే మద్యం విషయంలో కూడా భారీ ఎత్తున సీజర్లు నమోదయ్యాయి. 5509 లీటర్ల సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ 285 లీటర్లు, ఒడిశా, ఇతర రాష్ట్రాల నుంచి తరలిస్తున్న 1154 లీటర్ల లిక్కర్ ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి వినియోగించే 77 వేల లీటర్ల భారీ బెల్లపు ఊట నిల్వలను ధ్వంసం చేశారు. వీటన్నింటి విలువ రూ.74 లక్షలుగా ఉంది. 124.05 కిలోల గంజాయిని స్వాధీనం



చేసుకోగా, దాని విలువ రూ.5.36 లక్షలుగా నిర్ధారించారు.459 మంది అరెస్టునగదు, మద్యం, గంజాయి వంటి అక్రమ రవాణా కేసుల్లో ఇప్పటివరకు 459 మందిని అరెస్టు చేశారు. 716 కేసులకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో భాగంగా 36 మోటార్ సైకిళ్లు, 13 కార్లు, ఒక వ్యాను, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.87 లక్షలుగా ఉంది. సరైన పత్రాలు లేని కారణంగా 13 మొబైల్ ఫోన్లు, 10 చేతి గడియారాలు, 14 చీరలు, పదివేల టీ షర్టులు, 2500 కరపత్రాలు సీజ్ చేశారు. వీటి విలువ రూ.7.5 లక్షలుగా ఉంది.93 ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఘటనలుఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎం.సి.సి-మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఉల్లంఘించిన ఘటనలు 93 చోటుచేసుకోగా వాటిలో 34 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. 67 మంది ప్రభుత్వ ఉద్యోగులకు నోటీసులు జారీ చేయగా, 39 మందిని సర్వీస్ నుంచి తొలగించారు. 17 మందిపై ఇంకా చర్యలు తీసుకోవాల్సి ఉంది. 7,812 మంది గ్రామ, వార్డు వాలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. ఇంకా ఎంసిసి నిబంధనలు ఉల్లంఘించిన 26 మంది రాజకీయ నాయకులపై 17 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

# లోక్ సభ ఎన్నికల బరిలో బర్రెలక్క.. ఏ సింబల్ ఇచ్చారంటే

హైదరాబాద్ : ఎన్నికలంటే వివిధ పార్టీలకు చెందిన నేతలే అభ్యర్థులుగా నిలబడాల్సిన అవసరం లేదు.. రాజకీయ పార్టీలపై కడుపు మండిన సామాన్యులు సైతం పోటీ చేయొచ్చని నిరూపిస్తోంది బర్రెలక్క అలియాస్ శిరీష.నిరుద్యోగ సమస్యను ఏకరువు పెడుతూ గత ఏడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి చర్చనీయాంశమైంది ఈ సోషల్ మీడియా స్టార్. యువత గొంతుకగా మారి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసింది. ప్రచారంలో ఒడిదుడుకులు ఎదురైనా, సోదరుడిపై దాడి చేసి భయపెట్టినా..వెనక్కు తగ్గలేదు. అప్పటి నుండే మరింత ఉధృతంగా ప్రచారాన్ని కొనసాగించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమెకు ప్రతికూల ఫలితాలు వచ్చినా కుంగిపోలేదు.పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తానని బర్రెలక్క ప్రకటించి.. మరోసారి సెన్సేషనల్ అయ్యింది. అంతలో ఆమె పెళ్లి హడావుడిలో మునిగి తేలిపోయింది. వెంకటేశ్ అనే వ్యక్తిని మనువాడింది. ఆ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ బిజీగా మారిపోయింది. అయితే లోక్ సభ ఎన్నికల్లో శిరీష ఇక పోటీ చేయదని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమైంది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. తొలుత మల్కాజ్ గిరి నియోజకవర్గం నుండి బరిలోకి దిగుదామని భావించినప్పటికీ.. కానీ నాగర్ కర్నూల్ ప్రాంతంపై కాస్త పట్టు ఉండటంతో అక్కడి నుండి పోటీ చేసేందుకు సిద్ధమైంది. ఇటీవల నామినేషన్ దాఖలు చేసింది.కాగా, తాజాగా తనకు కేటాయించిన ఎన్నికల గుర్తుపై ప్రకటన చేసింది బర్రెలక్క. తనకు కేటాయించిన సింబల్ పై ఉ



బ్బితబ్బిబ్బు అయిపోతూ వీడియోను షేర్ చేసింది. ఇందులో శిరీష ఏమందంటే.. 'నాగర్ కర్నూల్ నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్న విషయం మీకు తెలుసు. చాలా మంది అక్క సింబల్ ఏం వచ్చింది అని అడుగుతున్నారు. చివరకు నేను ఎక్స్ పర్ట్ చేయని సింబల్ నాకు వచ్చింది. నిజంగా చాలా హ్యాపీగా ఉంది. నా స్మైల్‌ను బట్టి మీకు అర్థం అవుతూ ఉందనుకుంటా. నా లైఫ్ టర్న్ చేసిన గుర్తు వచ్చింది. విజిల్ సింబల్ కేటాయించింది ఈసీ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో దుమ్ములేపేసిన సింబల్ ఇది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా దుమ్ము లేపేలా ఆశీర్వదించండి. థాంక్యూ సో మచ్' అంటూ చెప్పుకొచ్చింది బర్రెలక్క. క్షాగా, ఆమెకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ గుర్తునే కేటాయించిన సంగతి విదితమే. ఇప్పుడు అదే సింబల్ రావడంతో ఆనందంలో వీడియోను షేర్ చేసుకుంది శిరీష.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు స్పందించిన డీకే..



న్యూఢిల్లీ : జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వీడియోల వ్యవహారంపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. సెక్స్ స్కాండల్ గురించి తెలిసి కూడా జనతాదళ్ (సెక్యులర్)తో బీజేపీ ఇంకా ఎందుకు పొత్తు పెట్టుకుంటోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై డీకే శివకుమార్ మంగళవారం ఎదురుదాడికి దిగారు.రేవణ్ణపై కర్ణాటక ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రశ్నపై డీకే మండిపడ్డారు. 'జేడీఎస్ కాంగ్రెస్‌తో పొత్తులో లేదు. బీజేపీ పొత్తులో ఉందో లేదో అమిత్ షా చెప్పాలి'అని డీకే డిమాండ్ చేశారు. ప్రజ్వల్ రేవణ్ణ వీడియోల గురించి అతని డ్రైవర్ కార్తిక్ గౌడ తొలుత బీజేపీ నేతలకే సమాచారమిచ్చాడన్నారు.ప్రజ్వల్ రేవణ్ణ వీడియోల వ్యవహారం కర్ణాటకలో తీవ్ర దుమారం రేపుతుంది. కాగా.. ప్రజ్వల్ రేవణ్ణ రాజకీయ భవిష్యత్ ఆందోళనకరంగా మారింది. పరిస్థితులను చూస్తే ప్రజ్వల్ రేవణ్ణ పెద్ద చిక్కుల్లో పడినట్లే కనిపిస్తోంది.

# Maharashtra Contractors' SOS To Shinde Govt Against 'Threats, Extortion'



NEW DELHI (ROYAL JOURNALISM): Two organisations of state government-approved contractors and engineers have written a joint letter to Maharashtra Chief Minister Eknath Shinde demanding a law to protect them from threats and extortion calls at work sites.The contractors have threatened to stop work from February-end if measures were not taken for their protection."Every district in Maharashtra state is facing the similar pattern where political opponents of the ruling side and also local-level politicians are forcefully stopping the on-going works, using physical violence against and extorting money from the contractor," the Maharashtra State Contractors Association (MSCA) and State Engineers Association (SEA) said in the letter sent to Chief Minister Eknath Shinde. The letter have also been addressed to Deputy Chief Ministers Devendra Fadnavis and Ajit Pawar, according to Indian Express.here have been increased instances of threatening with physical violence; beating up the contractor if they registered an opposition and dictating their own orders are growing across the state, the letter said, adding that these groups cannot be controlled by government officials."These groups are working in an identical manner all over, where they file written complaints against the contractor and later demand money," the letter dated February 3 said, the Indian Express reported.It said that the contractors were suffering silently because of the work they had taken and were bound to complete it."The ruling MLAs, MPs and other elected representatives have managed to get sanction for huge amounts of developmental works in the state. While executing it, political groups who are in the Opposition are ensuring that the works are stopped. To do this, these groups are ganging up against the contractors and the labourers, and abusing as well as beating them to stop the work," it said.The Chief Minister's Office has promised to look into the matter after going into the complaint and taking feedback from the field.

# PM Modi meets Padma awardees in Odisha, acknowledges their 'rich contributions'

